క్లుప్తంగా

ఆట వస్తువుల అందజేత

బిక్కవోలు: పందలపాక ప్రాథమిక పాఠశాలకు రూ.15 వేల విలువైన ఆట వస్తువులను దాతలు అందించినట్టు సోమవారం పాఠశాల హెచ్‌ఎం డి.అప్పారెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన ముష్టి వెంకట జగన్నాథశర్మ, వెంకటరవణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడైన సంకిస వెంకట కృష్ణమూర్తి, అనంతలక్ష్మి దంపతులు వీటిని సమకూర్చారు. ఇందుకు గ్రామానికి చెందిన గరిమెళ్ల సత్యప్రకాష్(వెంకన్న పంతులు) చొరవ చూపారు. దాతల సహకారంతో విద్యార్థులు ఉత్సాహంగా ఆడుతూ ఆరోగ్యంగా ఉంటారని హెచ్‌ఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమేశ్వర శర్మ, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాగభూషణం

గోకవరం: మండలానికి చెందిన కె.నాగభూషణం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. బూరుగుపూడి ద్వారకామాయి ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన జిల్లా కౌన్సిల్ ఎన్నికలో ఆయన జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో గోకవరం మండల ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన్ను మండల యూటీఎఫ్ శాఖ నాయకులు అభినందించారు.

చెత్త కుప్ప తొలగింపు

పెదపూడి: పెద్దాడ గ్రామంలో రెండు ఎస్సీ పేటల మధ్యలో ఉన్న పెద్ద చెత్తకుప్పను ఎట్టకేలకు జేసీబీ సాయంతో సోమవారం తొలగించారు. ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించి, చెత్త నుంచి తయారీ కేంద్రానికి దీనిని తరలించారన్నారు. వర్మి కంపోస్టు ఎరువుగా మార్చే ప్రక్రియ చేపడతారన్నారు.

అవగాహనతో అద్భుత ఆవిష్కరణలు

రాజానగరం: అంతరిక్ష పరిశోధనలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మరెన్నో అద్భుత ఆవిష్కరణలు రూపొందించవచ్చని దివాన్ చెరువులోని చైతన్య టెక్నో స్కూలు ప్రిన్సిపాల్ జి.ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. ఈ స్కూలుకు చెందిన 22 మంది విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌కు మూడు ప్రాజెక్టులను సమర్పించారు. ఇందుకు అవసరమైన కిట్లను డాక్టర్ సుంకర వినయ్ ఫౌండేషన్ చైర్మన్ సుంకర వెంకటేశ్వర్రావు సమకూర్చారు.

'ఆడుదాం ఆంధ్ర'పై అవగాహన

సీతానగరం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.రమేష్ సోమవారం అవగాహన కల్పించారు. వచ్చే నెల 15 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 15 ఏళ్లు పైబడిన బాల బాలికలు, మహిళలు, పురుషులు పాల్గొనవచ్చన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

అనపర్తి/రాజానగరం: అనపర్తి, రాజానగరం నియోజకవర్గాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈనెల 14 ఇవి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకత, పుస్తక పఠనం వల్ల కలిగే ఉపయోగాలపై చిన్నారులుక అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ పితామహులకు నివాళులర్పించారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- ఇనుగంటివారిపేటలో గడప గడపకూ..



ఇనుగంటివారిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజా

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు నిండాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని ఇనుగంటివారిపేటలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ఇనుగంటివారిపేట అభివృద్ధికి గత టీడీపీ ప్రభుత్వం రూ.57 లక్షలు మాత్రమే కేటాయించదని, అదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో రూ. 5.80 కోట్లతో అభివృద్ధి చేసిందన్నారు. అలాగే గ్రామంలో 2,602 మంది లబ్ధిదారులకు రూ.2.60 కోట్లు పైబడి నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ అవుతున్నాయన్నారు. గ్రామంలో డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. గడప గడపకూ కార్యక్రమంలో ఏ ఇంటికి వెళ్లినా జగన్ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్రాల జ్యోత్స్న, వైస్ ఎంపీపీ సత్యం మదన్‌బాబు, సర్పంచ్ సత్యం రాంపండు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కోండ్రపు ముత్యాలు, చల్లమళ్ల సుజీరాజు, గుల్లి దామోదరం, కుంచె అచ్యుత రామారావు, సుంకవల్లి సుబ్రహ్మణ్యం, సాదె చంటిబాబు, కుంచె లక్ష్మణరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీతానగరం/మధురపూడి: పేదలకు కష్ట సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన రూ.2.26 లక్షల విలువైన చెక్కులను సోమవారం రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లోని తన కార్యాలయంలో ఐదుగురు లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. వంగలపూడికి చెందిన కాజా ప్రభాకరరావు రూ.36 వేలు, రఘుదేవపురానికి చెందిన దాసరి వీరి వెంకట సత్యనారాయణకు రూ.1.40 లక్షలు, కోరుకొండ మండలం గాదరాడకు చెందిన గుండు అచ్చయ్యమ్మకు రూ.20 వేలు, చీర్ల వీరలక్ష్మికి రూ.10 వేలు, జి.యర్రంపాలేనికి చెందిన జోళ్ల సింగరాజుకు రూ.20 వేల చెక్కులు అందజేశారు.

బాలిక వైద్యానికి ఆర్థిక సాయం



బాలిక తల్లిదండ్రులకు ఆర్థికసాయం అందిస్తున్న ప్రతినిధులు

అనపర్తి: బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలికకు వైద్యం కోసం సోమవారం ఆర్థిక సాయం అందజేసినట్టు పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు, యువసేన సభ్యుడు పెనుగొండ శ్రీనివాసరావు తెలిపారు. తాపీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న కె.గంగవరం మండలం ఎండగండి గ్రామానికి శ్రీను కుమార్తె మోక్షిత కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. కుమార్తె చికిత్సకు శ్రీను ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఇది తెలుసుకున్న పద్మశాలీ యువసేన సభ్యులు రూ.72,500 ఆర్థికసాయంగా సేకరించారు. అనపర్తి మండలం పెడపర్తిలో ఉంటున్న బాలిక పెదనాన్న ఇంటికి రాష్ట్ర పద్మశాలి యువసేన కార్యవర్గ ప్రతినిధులు సోమవారం వెళ్లి, ఆమె తల్లిదండ్రులకు సాయాన్ని అందజేశారు. రాష్ట్ర పద్మశాలి యువసేన ప్రతినిధి మునగపాటి రమేష్, గోలి వంశీకృష్ణ, సీహెచ్ రంగనాథ్, పి.ఆనంద్, ఎంపీటీసీ బండారు శ్రీనివాసరావు, శంకర్‌బాబు, ఏలూరు శ్రీనివాసరావు, ముగ్గల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే నేరాల అదుపు

రాజానగరం: సైబర్ నేరాలను అదుపు చేయడం అవగాహనతోనే సాధ్యమవుతుందని తూర్పు మండల డీఎస్పీ ఎం. కిషోర్‌కుమార్ అన్నారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో సీఐ కాశీ విశ్వనాథ్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

హైస్కూల్ సందర్శన

సీతానగరం: మండల కేంద్రంలోని సీతానగరం ప్రభుత్వ హైస్కూల్‌ను డివిజన్ ఉప విద్యాశాఖాధికారి (డీవైఈవో) ఈ.నారాయణ సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తరగతిలో విద్యార్థులతో మాట్లాడారు. ఎంఈవో కె.స్వామినాయక్, ఎంఈవో- 2 ముత్యాలు, హెచ్‌ఎం ఎం.వీరభద్రరావు, పీడీలు సింహాద్రి, శంకరరావు పాల్గొన్నారు.

స్పందనకు ఒక్క అర్జీ

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఒక్క అర్జీ వచ్చిందని ఎంపీడీవో కె.రమేష్, తహసీల్దార్ కృష్ణారావు తెలిపారు. బరియల్ గ్రౌండ్ ఆక్రమణలకు గురవుతోందని సీతానగరానికి చెందిన ముస్లిం కమిటీ అర్జీ అందించిందన్నారు.

వైభవంగా గౌరమ్మ తల్లుల కల్యాణం



ఊలపల్లిలో గౌరమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: ఊలపల్లి గ్రామంలోని వెలమపేట వద్దనున్న పెద్ద గౌరమ్మ, చిన్న గౌరమ్మ తల్లుల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. రెండేళ్లకోసారి జరిగే ఈ కార్యక్రమం సోమవారం జరిగింది. పెద్ద గౌరమ్మతల్లి ఆలయం వద్ద గౌరమ్మ తల్లిదండ్రులుగా పెనుగొండ గ్రామానికి చెందిన బొడ్డు రవి అప్పారావు, అంజలి దంపతులు, చిన్న గౌరమ్మ తల్లి ఆలయం వద్ద గౌరమ్మ తల్లిదండ్రులుగా గ్రామానికి చెందిన కొంచా చరణ్, గంగా దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఒక గ్రామంలో ఇద్దరు గౌరమ్మ తల్లులను నిలిపి, ఎంతో ఘనంగా అమ్మవారి జాతర నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రూ.40 లక్షల వరకు ఈ జాతరకు స్థానిక ప్రజలు విరాళాలను సమకూరుస్తారని తెలిపారు. కాగా 22వ తేదీన జరిగే జాతరకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందారు రమ్య, రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సిరపురపు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, పార్టీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు విజయశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ బండారు శివ, కమిటీ సభ్యులు పోతల వీరబాబు, గొర్రిపాటి రమణ, జామి ఆనందరావు, నెక్కల రామారావు, యాడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం



జి.మామిడాడలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



దొడ్డిగుంట సచివాలయం వద్ద బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం దొడ్డిగుంట గ్రామంలో సోమవారం జరిగింది. అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద గ్రామసభ జరిగింది. జెడ్పీటీసీ రాంబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్సార్ సీపీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. అనంతరం గ్రామంలో అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజాప్రతినిధులు వివరించి, డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఎగురవేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌ను అందించారు. కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, సర్పంచ్ కారి సంజీవరావు, పార్టీ గ్రామ కన్వీనర్ తోట వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మడికి లక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, సొసైటీ అధ్యక్షుడు పోతుల బులి వీర్రాజు, పార్టీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పాలాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రంలో సుపరిపాలన

పెదపూడి: రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోరుతూ సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ కేతా తులసి అన్నారు. జి.మామిడాడ సచివాలయం-1లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని సోమవారం నోడల్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును సచివాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించి, గ్రామ సభ నిర్వహించారు. అనంతరం వలంటీరు ఇంటింటికీ తిరిగి, పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక మున్ని, ఎంపీటీసీ కర్రి వెంకటపద్మావతి, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, నల్లమిల్లి వేణురెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేలు చేసిన పార్టీని ఆదరించండి

అనపర్తి: రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా, పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి అన్నారు. 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమాన్ని సోమవారం స్థానిక గ్రామ సచివాలయం-2 పరిధిలో నిర్వహించారు. ముఖ్యఅతిథి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తుంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు ఆశీస్సులు అందించాలని ప్రజలకు కోరారు. వైఎస్సార్ సీపీ పతాకాన్ని, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వారా కుమారి, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖి చిట్టిరాజు, ఎంపీటీసీ బండారు శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కోనాల సత్యనారాయణరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, పెనుగొండ శ్రీను, కానూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం చేరిన ఎమ్మెల్సీ పాదయాత్ర



ఎమ్మెల్సీ రఘురాజు దంపతులను సత్కరిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి

రాజానగరం: త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి, రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ, జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేపట్టిన పాదయాత్ర సోమవారం రాజానగరం చేరుకుంది. మధ్యాహ్నం భోజన విరామం సమయంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చర్చి వద్ద ఆగిన ఆయనను వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి కలుసుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘురాజు దంపతులను దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే విజయనగరం జిల్లాకు చెందిన నాయకులు కొట్యాడ మహేష్, ఏపీ టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనుమోలు వెంకట రమణ, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కల్చరల్ అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివ, ఏఎంసీ వైస్ చైర్మన్ షేరు కృష్ణ, తదితరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

43 రోజుల పాదయాత్ర

ఎమ్మెల్సీ రఘురాజు తన స్వగ్రామమైన విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవరం నుంచి ఈ నెల 8న పాదయాత్ర ప్రారంభించారు. సుమారు 820 కిలోమీటర్లు దూరంలోని తిరుమలకు చేరుకునేందుకు 43 రోజుల సమయం పడుతుంది. ఇంతవరకూ 239 కిలోమీటర్లు నడిచారు. ఆయనకు దారి పొడవునా ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతున్నాయి. రఘురాజుతోపాటు మరో 26 మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.

కార్తికం.. కమనీయం

రాజానగరం/మధుపూడి/రంగంపేట/అనపర్తి/బిక్కవోలు/పెదపూడి: కార్తిక మాసంలో మొదటి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, దీపోత్సవం వైభవంగా జరిగాయి. రాజనగరం, అనపర్తి నియోజకవర్గాల్లోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.



రాజానగరం రాజలింగేశ్వరస్వామి ఆలయంలో..




కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..



చంద్రేడులో చంద్రశేఖరస్వామి



రామేశ్వరంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



పందలపాకలో దీపాలంకరణ చేస్తున్న భక్తులు



అనపర్తి మార్కండేయపురంలోని శివాలయంలో పంచామృతాభిషేకం

నేడు మండల పరిషత్ సమావేశం

బిక్కవోలు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ జేఏ ఝాన్సీ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కోరారు.

23 నుంచి గైట్‌లో సదస్సు

రాజానగరం: గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో బెంగళూరులోని వేద సొసైటీ సహకారంతో ఈనెల 23 నుంచి మూడు రోజుల సదస్సు జరుగుతుందని కళాశాల డైరెక్టర్ కె.శశికిరణ్‌వర్మ తెలిపారు. వాక్యూమ్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు, అప్లికేషన్స్‌లో అభివృద్ధి చెందుతున్న ధోరణులు అనే అంశంపై 'వేద 2023' పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ప్రజారోగ్యంలో ఫార్మాసిస్టులు కీలకం

రాజానగరం: ప్రజారోగ్యంలో ఫార్మాసిస్టులు కీలకమని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్ కంట్రోల్ నవరపు విజయకుమార్ అన్నారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో సోమవారం 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో వికాస్, వీజేస్, లక్ష్మి, కేజేఆర్, రాజీవ్ గాంధీ ఫార్మసీ కళాశాలల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీకేలో మహిళలకు శిక్షణ

రాజానగరం: గ్రామీణ యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రధానాధికారి డాక్టర్ వీఎస్‌జీఆర్ నాయుడు అన్నారు. కలవచర్లలోని కేవీకేలో జిల్లా ఆత్మ ప్రాజెక్టు సహకారంతో కొబ్బరి పీచు, జనపనార ఉత్పత్తులపై వారం రోజుల పాటు నిర్వహించే శిక్షణను సోమవారం ప్రారంభించారు. నాయుడు మాట్లాడుతూ సమాజాన్ని ప్లాస్టిక్ రహితంగా తయారుచేసేందుకు కొబ్బరి పీచు, జనపనారతో తయారు చేసిన వస్తువుల వినియోగం తోడ్పడుతుందన్నారు. జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ జ్యోతిర్మయి, చేతివృత్తుల విభాగం విశ్రాంత అధికారి ఆర్.సుధాకర్ మాట్లాడారు. కలవచర్లకు చెందిన ఎం.శివకుమారి మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరిస్తున్నారు. గోకవరం మండలానికి చెందిన 15 మంది గ్రామీణ మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేశారు.